Assembles Of The Living Elohim, India Presents..................

SATYAMUNAKAI PORATAM REGD. NO. 67970/97 REGD. MONTHLY NEWSPAPER

# సత్యమునకై పోరాటం

Editor & Publisher : Bro. Isaac E. Kusuma,
MALIKIPURAM - 533 253
E.G.Dt. (A.P.) India
E-mail : aotleindia@rediffmail.com
Phone : 08862-227613
Cell : 98493-85038

Postal Regd. No. H/APM/01 Valid upto December 2005
Posted on 30th of Every Month
Annual Subscription Rs.25/-

To
Bro./Sis,

VOLUME : 9 | February 2006 | Pages : 4 | Issue : 98

# ధర్మశాస్త్రము నెరుగని క్రైస్తవ జనాంగము

## శాపగ్రస్తమైనది మరియు మోసకరమైనది

క్రైస్తవ బోధకులందరూ ధర్మశాస్త్రం కొట్టివేయబడినదని బోధిస్తూ ఉంటారు. అందుకే విశ్వాసులు దానిని గూర్చి సరియైన అవగాహనలేక ఉన్నారు. నిజానికి ధర్మశాస్త్రమంటే ఏమిటో క్రైస్తవులెవరికీ తెలియనే తెలియదని చెప్పవచ్చును. ధర్మశాస్త్రమనగా 613 ఆజ్ఞలు. ఇందులో 365 ఆజ్ఞలు **చేయకూడదు** అని బోధించునవి 248 ఆజ్ఞలు **తప్పనిసరిగా చేయవలెను** అని బోధించునవి. 365 + 248 = 613. ఇవి కేవలం ఇశ్రాయేలీయులకే అని క్రైస్తవ బోధకుల గుడ్డిబోధ. కాని ఇవి యావత్ ప్రపంచానికి అని సత్యమెరిగిన మా బోధ. కేవలం ఇశ్రాయేలీయులకే, ఇశ్రాయేలు దేశము పరిధికి మాత్రమేనని అన్యులకు కాదని చాలా మంది అబద్దికుల బోధ. కాని ఇశ్రాయేలీయులకు + అన్యులకు ఒకే కట్టడ అని బైబిల్ బోధిస్తున్నది. సంఖ్యా. 15:14-16, 26,29,30. ఇశ్రాయేలీయులు + అన్యులు కలిసి ఐగుప్తు నుండి కానానుకు బయలుదేరారు. నిర్గమ 12:37,38. అన్యుడైన అబ్రాము నుండి యూదయ జనాంగము ఆరంభమైనది. అబ్రహాము ఇశ్రాయేలీయుల పితరుడే అయినా / హెబ్రీయుడే అయినా, ముందు అతడు అన్యుడు అని మనము మరచిపోరాదు. అన్యులలో నుండి యూదయ జనాంగం వచ్చినదిగాని యూదయ జనాంగం నుండి అన్యులు రాలేదు. ఇది కఠినమైన మాట అయినా అంగీకరించకతప్పదు. – ***నా మందిరము సమస్త అన్యజనులకు ప్రార్థనామందిరమనబడును మార్కు* 11:17.** ఆయన మందిరములో అన్యులు కూడా పరిచర్య చేయుదురని యెషయా 56:3-7 ఋజువుచేయుచున్నది. అన్యజనులు యూదుల చెంగుపట్టుకొని వారితో నడుతురని జెకర్యా 8:23 చెపుతుంది. అన్యజనులు + యూదులు కలసి ఒకే సమాజమందిరములో ఎలోహీంను ఆరాధిస్తున్నట్లు అ॥కార్య. 13:42 లో కన్పించుచున్నది. (జనులు అని వ్రాయబడిన ఈ మాట ఇంగ్లీషులో చూస్తే అన్యజనులు అని ఉంది.) ఎలోహీం పక్షపాతి కాడనియు ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొనువానిని ఆయన అంగీకరించును అ.కార్య. 10:34,35. ఫరో సేవకులలో యావె మాటకు భయపడిన అన్యులు ఉన్నారు. నిర్గమ 9:20; యావెకు భయపడి ఆయన వారికి సహాయము చేసి మేలు పొందిన అన్యులు కూడా ఉన్నారు. యెహోషువ 2:1-23, 6:17,22,23,25. ఇశ్రాయేలీయులతో అన్యులు కూడా కలిసి ఉన్నారు. ఇశ్రాయేలీయులకు ఒక ధర్మశాస్త్రం అన్యులకు మరొక ధర్మశాస్త్రం పరమతండ్రి ఇచ్చాడంటారా? లేదే? ఇద్దరికీ ఒకటేనని సంఖ్యా 15:14-16,26,29,30. ఋజువు చేయుచుండగా, బైబిల్లోని – లోతైన విషయములు తెలియని/గ్రహించని/గ్రహించుటకు ఇష్టపడని క్రైస్తవ బోధకులు, ధర్మశాస్త్రముతో మనకు సంబంధం లేదని, అది కొట్టివేయబడినదని, క్రీస్తు సిలువలో దానిని కొట్టి వేసాడని బోధించుట ఎంతటి అవివేకము? మెస్సీయ దేనిని కొట్టివేసాడో, దేనిని సమాప్తమైనదని చెప్పినాడో గ్రహించని ఈ అంధుల వలన మొత్తం క్రైస్తవ ప్రపంచమంతా అంధకారంలో కూరుకుపోయి వెలుగును చూడకున్నది. మరి గుడ్డి బోధకులు బోధిస్తే వారి బోధ వినే అందరూ కలసి పడేది గుంటలోనే గదా? మత్తయి 15:14, ద్వి॥వాక్య 4:13,14; ఒక అబద్ధ బోధకుని యొక్క బోధ వినుట ద్వారా బోధించువాడు మాత్రమే గాక బోధ వినువారు కూడా నాశనమవుదురని ఈ క్రింది వాక్యములు ఋజువు చేయుచున్నవి. యెహెజ్కేలు 13:8-14, యిర్మీయా 20:6, మత్తయి 15:14; పులిసిన పిండిలాంటి బోధకుడుంటే వాడి సంఘమంతా వాడి తప్పుడు బోధతో పులిసిన విశ్వాసులే తయారవ్వుతారు. గనుక మీ తప్పుడు బోధకుల మాటలు ప్రక్కన పెట్టి లేఖనాలు ఏమి చెపుచున్నవో పరిశీలించండి.

❖ మన రక్షకుడు, మన మాదిరి అయిన యషువ మెస్సీయ ధర్మశాస్త్రమును గూర్చి ఏమి చెప్తున్నాడో చూద్దామా!

### నా ఇశ్రాయేలు దేశం

– రచన, స్వరకల్పన : **బ్రదర్ ఐజక్ ఇ. కుసుమ**

పల్లవి : నా రక్షకుడు పుట్టిన దేశం
నా నజరేయుడు నడిచిన దేశం
నాకై నాతండ్రి బలియైన దేశం
నా దేశం - ఇది నా దేశం ॥నా రక్షకుడు॥

1. పితరులు ఎందరో ప్రార్థించిన దేశం
ప్రవక్తలెందరో ప్రవచించిన దేశం
పాడిపంటలకు అనువైన దేశం
నా దేశం - ఇది నా దేశం ॥నా రక్షకుడు॥

2. విశ్రాంతి దినము పాటించు దేశం
విరివిగ పండుగలు ఆచరించుదేశం
విశ్వాసులకు వెలుగిచ్చు దేశం
నా దేశం - ఇది నా దేశం ॥నా రక్షకుడు॥

3. అంజూరపు చెట్టు చిగురించు దేశం
అన్యజనులను వెలిగించు దేశం
ఆత్మీయులకు ఆనంద దేశం
నా దేశం - ఇది నా దేశం ॥నా రక్షకుడు॥

4. పరిశుద్ధులులెందరో నివశించు దేశం
పరిశుద్ధాత్మ అల్లాడు దేశం
పరిశుద్ధ గ్రంథం పఠించు దేశం
నా దేశం - ఇది నా దేశం ॥నా రక్షకుడు॥

***ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములైనను కొట్టివేయవచ్చితిని తలంచవద్దు, నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు. ఆకాశమును భూమియు గతించిపోయిననేగాని ధర్మశాస్త్రమంతయు నేరవేరువరకు దాని నుండి యొక పొల్లయినను ఒక సున్నయైనను తప్పిపోదని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను. మత్తయి 5:17,18***

***ధర్మశాస్త్రములో ఒక పొల్లయినా తప్పిపోవుటకంటే ఆకాశమును భూమియు గతించిపోవుట సులభము. లూకా 16:17.***

❖ ఆయన బోధించుటకు నిలువబడినప్పుడు ఆయన ఉపయోగించిన గ్రంథము **"ధర్మశాస్త్రము - ప్రవక్తల వచనములు"** మాత్రమే. లూకా 4:16-21, లూకా 24:25-27,32,44-47. మత్తయి 12:5, 23:23, లూకా 10:26, 16:17, యోహాను 7:19, 8:17, 10:34, 15:25.

❖ ఆయన శిష్యులైన అపోస్తలులు మరియు సమాజమందిరములలోని అధికారులు ఉపయోగించిన గ్రంథము **"ధర్మశాస్త్రము - ప్రవక్తల వచనములు"** మాత్రమే. అ.కార్య. 1:20; 2:16,25,30,34; 4:25-27; 7:37,42,43,47-50; 8:32; 13:15,27,33,40; అ.కార్య 15:15,21; 23:15; 26:23; 28:23,26,27,33,34.

❖ 310 వచనములకు పైగా పాత నిబంధనలోని ప్రవచనములను ఎత్తి వ్రాస్తూ వాటిని ఋజువు చేస్తూ క్రొత్త నిబంధన గ్రంధము వ్రాయబడియున్నది. ఏఏ ప్రవచనము ఎక్కడెక్కడ, ఎవరి విషయంలో నెరవేరినదో– నెరవేరవలసియున్నదో వ్రాయబడిన గ్రంధమే క్రొత్త నిబంధన గ్రంథము. **ధర్మశాస్త్రము – ప్రవక్తల వచనములతో** సంబంధం లేకుండా క్రొత్త నిబంధన గ్రంథము లేదు.

చాలామంది క్రైస్తవ బోధకులు మెస్సీయా మాటలను (మత్తయి 5:17,18, లూకా 16:17) తృణీకరించుచూ సౌలు వ్రాతలను అపార్ధము చేయుచూ (2 పేతురు 3:16) స్వకీయ నాశనమునకు పరుగెడుచున్నారు. అందుకే సౌలు వ్రాతలలోని ధర్మశాస్త్రమునకు సంబంధించిన విషయములను తప్పుగా అన్వయించుచున్నారు. రోమా, గలతీ, హెబ్రీ, కొలస్సీ పత్రికలను ముఖ్యంగా తప్పుగా బోధిస్తున్నారు. వాటిని చాలా జాగ్రత్తగా తెల్సుకొనుట మంచిది. 2 పేతురు 3:16 లోని వారు క్రైస్తవ బోధకులేనేమో కాస్త ఆలోచించండి.

క్రైస్తవ బోధకులు ధర్మశాస్త్రము నెరుగని శాపగ్రస్తులు (యోహాను 7:49). ధర్మశాస్త్రమంటే 613 ఆజ్ఞలు. (ఈ 613 ఆజ్ఞలు మీకు పుస్తకరూపంలో కావలయునంటే రూ 20/– పంపి పొందడి.) ధర్మశాస్త్రము లేదని బోధించు అబద్ద బోధకులెవరైనా ఈ 613 ఆజ్ఞలు వారు అనుసరించడం లేదని ఋజువు చేయగలిగిన యెడల, అప్పుడు నేనును ధర్మశాస్త్రము లేదని ఒప్పుకుంటాను. ఈ నా పత్రికా సవాల్‌ను ఎదుర్కొని సత్యమును గ్రహించవలసినదిగా క్రైస్తవులను కోరుచున్నాను. మీ ప్రశ్నలు, సందేహములు, అనుమానములు, విమర్శలు నిర్మొహమాటంగా నాకు తెలియపర్చండి.

**క్రొత్త నిబంధన గ్రంథములో ధర్మశాస్త్రమును గూర్చిన రిఫరెన్సులు :**

| | | |
|---|---|---|
| మత్తయి | 5:17,18 | – ధర్మశాస్త్రమును కొట్టివేయరాలేదు. |
| ” | 7:12 | – ధర్మశాస్త్రమును ప్రవక్తల ఉదేశమునైయున్నది. |
| ” | 11:13 | – ధర్మశాస్త్రమును సహా ప్రవచించుచుండెను. |
| ” | 12:25 | – ధర్మశాస్త్రమందు చదువలేదా? (వి॥ఉ॥ నిర్దోషులైరని) |
| ” | 22:36 | – ధర్మశాస్త్రములో ముఖ్యమైన ఆజ్ఞ ఏది? |
| ” | 22:40 | – ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికి..... |
| ” | 23:23 | – ధర్మశాస్త్రములో ప్రధానమైన విషయములు మూడు (న్యాయము, కనికరము, విశ్వాసము) |
| లూకా | 2:22 | – ధర్మశాస్త్రము చొప్పున శుద్ధి చేసుకొను దినములు |
| ” | 2:23 | – మోషే ధర్మశాస్త్రము చొప్పున వారు తమ్మును శుద్ధిచేసుకొను దినములు |
| ” | 2:24 | – ధర్మశాస్త్రమందు వ్రాయబడినట్టు |
| ” | 2:27 | – ధర్మశాస్త్రము పద్ధతి చొప్పున |
| ” | 2:39 | – ధర్మశాస్త్రము చొప్పున సమస్తము తీర్చిన తరువాత.... |
| ” | 10:25,26 | – ధర్మశాస్త్రమందేమి వ్రాయబడియున్నది? నీవేమి చదువుచున్నావు? |
| ” | 11:45,46,52 | – ధర్మశాస్త్రోపదేశకులారా! |
| ” | 16:16 | – యెహాను కాలము వరకు ధర్మశాస్త్రము ప్రవక్తలు.... |
| ” | 16:17 | – ధర్మశాస్త్రములో ఒక పొల్లయినను తప్పిపోవుట కంటే ఆకాశమును భూమియు గతించుట సులభము. |
| ” | 24:44 | – ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడనవన్నియు..... నెరవేరినవి. |
| యోహాను | 1:17 | – ధర్మశాస్త్రము మోషే ద్వారా అనుగ్రహింపబడెను. |
| ” | 1:45 | – ధర్మశాస్త్రములో మోషేయు ప్రవక్తలు ఎవరిని గూర్చి వ్రాసిరో.. |
| ” | 7:19 | – మోషే మీరు ధర్మశాస్త్రము ఇయ్యలేదా? మీలో... గైకొనను. |
| ” | 7:23 | – మోషే ధర్మశాస్త్రము మీరకుండునట్లు వి॥దిన సున్నతి పొందునుగదా? |
| ” | 7:49 | – ధర్మశాస్త్రమెరుగని జనాంగము శాపగ్రస్తము. |
| ” | 7:51 | – వినక మునుపు ధర్మశాస్త్రము అతనికి తీర్పుతీర్చునా? |
| ” | 8:5 | – రాళ్లు రువ్వి చంపవలెనని ధర్మశాస్త్రములో మోషే చూపించాడు. |
| ” | 8:17 | – ఇద్దరు ముగ్గురు సాక్ష్యులు సాక్ష్యము సత్యమని మీ ధర్మశాస్త్రములో వ్రాయబడెనుగదా! |
| ” | 10:34 | – మీ ధర్మశాస్త్రములో వ్రాయబడి యుండలేదా? |
| ” | 12:34 | – మెస్సీయ ఎల్లప్పుడు ఉండునని ధర్మశాస్త్రము చెప్పుట వింటిమి...... |
| ” | 15:25 | – ధర్మశాస్త్రములో వ్రాయబడిన వాక్యము నెరవేరునట్లు..... |
| ” | 18:31 | – పిలాతు: మీ ధర్మశాస్త్రము చొప్పున అతనికి తీర్పు తీర్చుడనగా...... |
| ” | 19:7 | – మాకొక నియమము (ధర్మశాస్త్రము) కలదు....... |
| అ.కార్య. | 6:13 | – పరిశుద్ధ స్థలమునకు ధర్మశాస్త్రమునకు విరోధంగా మాట్లాడుచున్నాడు. |
| ” | 7:53 | – యావే దూతలు ద్వారా నియమింపబడిన ధర్మశాస్త్రము.... |
| ” | 13:15 | – ధర్మశాస్త్రమును ప్రవక్తల వచనములును చదివిన తరువాత |
| ” | 13:39 | – మోషే ధర్మశాస్త్రము వలన ఏ విషయములలో నీతిమంతులుగా తీర్చబడలేకపోతిరో ఆవిషయములన్నిటిలో విశ్వసించు ప్రతివాడును ఈయన వలననే నీతిమంతుడుగా తీర్చబడునని.... |
| ” | 15:5 | – మోషే ధర్మశాస్త్రమును గైకొనినవారికి అజ్ఞాపింపవలెనని.. |
| ” | 15:15 | – ప్రవక్తల వాక్యములు సరిపడియున్నవి. |
| ” | 18:13 | – వీడు ధర్మశాస్త్రమునకు వ్యతిరిక్తముగా ఎలోహీంను ఆరాధించటకు జనులను ప్రేరేపించుచున్నాడనిరి. (నేరం) |
| ” | 18:15 | – మీ ధర్మశాస్త్రమును గూర్చిన వాదమైతే మీరే చూచుకొనుడి? |
| ” | 21:20 | – వారందరూ ధర్మశాస్త్రమందు ఆసక్తిగలవారు. |
| ” | 21:24 | – నీవును ధర్మశాస్త్రమును గైకొని యధావిధిగా నడుచుకొనుచున్నావనియు తెలుసుకొందురు. |
| ” | 21:28 | – ధర్మశాస్త్రమునకును ఈ స్థలమునకును విరోధముగా అందరికి అంతట బోధించుచున్నవాడు వీడే. |
| ” | 22:3 | – మన పితరుల ధర్మశాస్త్ర సంభంధమగు విషయందు శిక్షితుడనై. |
| ” | 22:12 | – ధర్మశాస్త్రము చొప్పున భక్తిపరుడునైన అననీయ.... |
| ” | 23:4 | – ధర్మశాస్త్రము చొప్పున నన్ను విమర్శింపకూర్చుండి, ధర్మశాస్త్రమునకు విరోధముగా నన్ను కొట్టనాజ్ఞాపించుచున్నావా? |
| ” | 23:29 | – వారు తమ ధర్మశాస్త్ర వాదములను గూర్చి అతని మీద నేరము మోపిరేగాని... వేరే నేరం అతనిలో కనిపించలేదు. |
| ” | 24:14 | – ధర్మశాస్త్రమందును ప్రవక్తల గ్రంధముల యందును వ్రాయబడియున్న వన్నియు నమ్మి..... |
| ” | 25:8 | – అందుకు సౌలు – యూదుల ధర్మశాస్త్రమును గూర్చి, యావె ఆలయమును గూర్చి గాని, కైసరును గూర్చిగాని నేనెంత మాత్రమును తప్పిదము చేయలేదని సమాధానము చెప్పెను. |
| ” | 26:23 | – ప్రవక్తలును మోషేయు ముందుగా చెప్పినవి కాక మరి ఏమియు చెప్పక, అల్పులకును ఘనులకును సాక్ష్యమిచ్చుచుంటిని. |
| ” | 28:23 | – మోషే ధర్మశాస్త్రములో నుండియు ప్రవక్తలలో నుండియు సంగతులెత్తి యషువను గూర్చి వివరముగా బోధించుచు వారిని ఒప్పించుచుండెను. |
| రోమా | 2:11 | – ధర్మశాస్త్రము లేక పాపము చేసినవారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు. |
| ” | 2:12 | – ధర్మశాస్త్రము కలిగినవారై పాపము చేసిన వారందరు ధర్మశాస్త్రము సారముగా తీర్పు పొందుదురు. |
| ” | 2:13 | – ధర్మశాస్త్రము వినువారు కాదుగాని దానిని అనుసరించి నడుచువారే నీతిమంతులు |
| ” | 2:14–16 | – ధర్మశాస్త్రము లేని అన్యజనులు తప్పు–ఒప్పులను ధర్మశాస్త్రము వలననే తెలుసుకొనుచున్నారు. |

” 2:17 – ధర్మశాస్త్రమందు అతిశయించు యూదులు

” 2:18 – ధర్మశాస్త్రమందు ఉపదేశము పొందిన

” 2:19-24 – జ్ఞాన సత్య స్వరూపమైన ధర్మశాస్త్రము......

” 2:23 – ధర్మశాస్త్రమందు అతిశయించు నీవు.......

” 2:25 – నీవు ధర్మశాస్త్రమునునుసరించి ప్రవర్తించువాడవైతివా....

” 2:26 – కాబట్టి సున్నతి లేనివారు ధర్మశాస్త్రపు నీతి విధులను.....

” 2:27 – సున్నతి లేనివారు ధర్మశాస్త్రమును......

” 3:19 – ధర్మశాస్త్రము చెప్పుచున్న వాటన్నిటిని.....

” 3:20 – ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు మూలముగా......

” 3:20 – ధర్మశాస్త్రము మన పాపమెట్టిదో తెలియచున్నది.

” 3:21 – ధర్మశాస్త్రమునకు వేరుగా ఎలోహీం నీతి బయలుపడుచున్నది....

” 3:28 – ధర్మశాస్త్ర సంబధమైన క్రియలు లేకుండ విశ్వాసము వలననే....

” 3:31 – విశ్వాసము ద్వారా ధర్మశాస్త్రమును నిరర్థకము చేయుచున్నామా? అట్లనరాదు ధర్మశాస్త్రమును స్థిరపరచుచున్నాము.

” 4:13 – ధర్మశాస్త్రము మూలముగా కలుగలేదు......

” 4:14 – ధర్మశాస్త్ర సంబంధులు వారసులైన యెడల.....

” 4:15 – ధర్మశాస్త్రము ఉగ్రతను పుట్టించును, ధర్మశాస్త్రము లేనియెడల అతిక్రమము లేకపోవును.

” 4:16 – ధర్మశాస్త్రము గలవారికి మాత్రము కాక.....

” 5:13 – ధర్మశాస్త్రము వచ్చినది గనుక పాపము లోకములో ఉండెను.

” 5:13 – ధర్మశాస్త్రము లేనపుడు పాపము ఆరోపింపబడదు.

” 5:20 – అపరాధము విస్తరించునట్లు ధర్మశాస్త్రము ప్రవేశించెను.

” 6:14 – మీరు కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కారు.

” 6:15 – కృపకే గాని ధర్మశాస్త్రమునకు లోనైనవారు కామని పాపము చేయుదుమా? అదెన్నటికి కూడదు.

” 7:1 – మనుష్యుడు బ్రతికినంత కాలమే ధర్మశాస్త్రమతని మీద ప్రభుత్వము చేయుచున్నదని మీకు తెలియదా?

” 7:1 – ధర్మశాస్త్రము ఎరిగిన మీతో మాట్లాడుచున్నాను.

” 7:2 – భర్తగల స్త్రీ, భర్త బ్రతికియున్నత వరకే ధర్మశాస్త్రము వలన అతనికి బద్ధురాలు గాని, భర్త చనిపోయిన యెడల **భర్త విషయమైన ధర్మశాస్త్రము** నుండి ఆమె విడుదల పొందును.

” 7:3 – భర్త చనిపోయిన యెడల ఆమె ధర్మశాస్త్రము నుండి విడుదల పొందును.

” 7:5 – ధర్మశాస్త్రము వలననైన పాపేచ్ఛలు మన అవయవములలో కార్యసాధకములై యుండెను.

” 7:6 – ధర్మశాస్త్రము నుండి విడుదల పొందితిమి గనుక.....

” 7:7 – ధర్మశాస్త్రము పాపమాయెనా? అట్లనరాదు. ధర్మశాస్త్రము వలననే గాని పాపమనగా ఎట్టిదో నాకు తెలియకపోవును.

” 7:7 – ఆశింపవద్దని ధర్మశాస్త్రము చెప్పని యెడల దురాశయన ఎట్టిదో నాకు తెలియక పోవును.

” 7:8 – ధర్మశాస్త్రము లేనపుడు పాపము మృతము.

” 7:9 – ఒకప్పుడు నేను ధర్మశాస్త్రము లేకుండా జీవించుచుంటిని గాని, ఆజ్ఞ వచ్చినప్పుడు పాపమునకు మరళా జీవము వచ్చెను.

” 7:12 – కాబట్టి ధర్మశాస్త్రము పరిశుద్ధమైనది, ఆజ్ఞ కూడా పరిశుద్ధమైనదియు నీతి గలదియు ఉత్తమైనదియునై యున్నది.

” 7:14 – ధర్మశాస్త్రము ఆత్మసంబంధమైనదని యెరుగుదుము.

” 7:16 – ధర్మశాస్త్రము శ్రేష్ఠమైనదనెనట్టు ఒప్పుకొనుచున్నాను.

” 7:21 – ఒక నియమము (ధర్మశాస్త్రం) కనబడుచున్నది.

” 7:22 – అంతరంగ పురుషుని బట్టి ఎలోహీం ధర్మశాస్త్రమునందు నేను ఆనందించుచున్నాను.

” 7:23 – ధర్మశాస్త్రములో పోరాడుచు నా అవయవములలో నున్న....

” 8:2 – ధర్మశాస్త్రము దేనిని చేయజాలకపోయెనో దానిని ఎలోహీం చెసెను.

” 8:3 – ధర్మశాస్త్ర సంబంధమైన నీతి విధి నెరవేర్చబడవలెనని..

” 8:7 – అది ఎలోహీం ధర్మశాస్త్రమునకు లోబడదు.. లోబడనేరదు.

” 9:4 – ధర్మశాస్త్రము ప్రధానమును అర్చనాచారాధులును వాగ్దానములు వీరివి.

” 9:31 – నీతి కారణమైన నియమమును వెంటాడినను ఆ నియమమును అందుకొనలేదు.

” 10:4 – మెస్సీయ ధర్మశాస్త్రమునకు సమాప్తియైయున్నాడు.

” 10:5 – ధర్మశాస్త్ర మూలమగు నీతిని నెరవేర్చువాడు....

” 13:8 – పొరుగు వానిని ప్రేమించువాడే ధర్మశాస్త్రమును నెరవేర్చినవాడు.

” 13:10 – ప్రేమ కలిగి యుండుట ధర్మశాస్త్రమును నెరవేర్చుటయే.

1 కొరింథి 9:8 – ధర్మశాస్త్రము కూడా వీటిని చెప్పుచున్నది గదా?

” 9:9 – అని మోషే ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది.

” 9:20 – ధర్మశాస్త్రమునకు లోబడినవారిని సంపాదించుకొనుటకు...

” 9:21 – ఎలోహీం విషయమై ధర్మశాస్త్రము లేనివాడనుకాను గాని మెస్సీయ విషయమై ధర్మశాస్త్రమునకు లోబడినవాడను.

” 9:21 – ధర్మశాస్త్రము లేని వారిని సంపాదించుకొనుటకు....

” 14:21 – అని యావె చెప్పుచున్నాడని ధర్మశాస్త్రములో వ్రాయబడియున్నది.

” 14:34 – ఈలాగు ధర్మశాస్త్రము చెప్పుచున్నది.

” 15:56 – పాపముకున్న బలము ధర్మశాస్త్రమే.

గలతీ 2:15 – ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున....

” 2:15 – ధర్మశాస్త్ర సంబంధమైన క్రియల మూలమున గాక....

” 2:15 – ధర్మశాస్త్ర సంబంధ క్రియల మూలమున ఏ శరీరియు....

” 2:19 – ధర్మశాస్త్ర వలన ధర్మశాస్త్రము విషయమై.....

” 2:21 – నీతి ధర్మశాస్త్రము వలననైతే ఆ పక్షమందు.....

” 3:2 – ధర్మశాస్త్ర సంబంధ క్రియల వలన ఆత్మను పొందితిరా?...

” 3:5 – ధర్మశాస్త్ర క్రియలవలనా.....

” 3:10 – ధర్మశాస్త్రము విధించిన క్రియలకు.....

” 3:10 – ధర్మశాస్త్ర గ్రంథమందు వ్రాయబడిన విధులన్నియు

” 3:11 – ధర్మశాస్త్రము చేత ఎవడును ఎలోహీం ఎదుట.....

” 3:12 – ధర్మశాస్త్రము విశ్వాస సంబంధమైనదికాదు.

” 3:14 – ధర్మశాస్త్రము యొక్క శాపము నుండి విమోచించెను.

” 3:17 – 430 సంll ల తర్వాత వచ్చిన ధర్మశాస్త్రం....

” 3:18 – ఆ స్వాస్థ్యము ధర్మశాస్త్ర మూలముగా కలిగిన.....

” 3:19 – అలాగైతే ధర్మశాస్త్రమెందుకు?

” 3:21 – ధర్మశాస్త్రము ఎలోహీం వాగ్దానములకు విరోధమైనదా? అట్లనరాదు.

” 3:21 – జీవింపచేయు శక్తిగల ధర్మశాస్త్రము....

” 3:23 – మనము ధర్మశాస్త్రమునకు లోనైన వారమైతిమి..

” 3:24 – ధర్మశాస్త్రము మనకు బాల శిక్షకుడాయెను.

” 4:5 – ధర్మశాస్త్రమునకు లోబడియున్న వారిని విమోచించుటకై ధర్మశాస్త్రమునకు లోబడిన వాడాయెను.

” 4:21 – ధర్మశాస్త్రమునకు లోబడియుండ గోరువారలారా! మీరు ధర్మశాస్త్రము వినుటలేదా?

| | | |
|---|---|---|
| ” | 5:3 | – ధర్మశాస్త్రము యావత్తు ఆచరింపబద్ధుడై యున్నాడని.... |
| ” | 5:4 | – ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడువారెవరో.... |
| ” | 5:14 | – ధర్మశాస్త్రమంతయు – నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమించు. |
| ” | 5:18 | – మీరు ఆత్మచేత నడిపించబడిన యెడల ధర్మశాస్త్రమునకు లోనైనవారుకారు. |
| ” | 6:13 | – సున్నతి పొందిన వారైనను ధర్మశాస్త్రము ఆచరింపరు. |
| ఎఫెస్సీ | 2:14 | – విధి రూపకమైన ఆజ్ఞల గల ధర్మశాస్త్రమును.... |
| ఫిలిప్పీ | 3:5 | – ధర్మశాస్త్రము విషయమై పరిసయ్యుడనై... |
| ” | 3:6 | – ధర్మశాస్త్రము వలన నీతి విషయము అనింద్యుడనైయుంటిని. |
| ” | 3:9 | – ధర్మశాస్త్రమూలమైన నా నీతిని గాక...... |
| 1 తిమోతి | 1:7 | – ధర్మశాస్త్రోపదేశకులై యుండగోరి.... |
| ” | 1:11 | – ధర్మశాస్త్రము ధర్మ విరోధులకు.......... నియమింపబడెను. |
| ” | 1:11 | – (ధర్మశాస్త్రము) నీతిమంతునికి నియమింపబడలేదు. |
| ” | 1:11 | – ధర్మశాస్త్రమూలముగా ఉపయోగించిన యెడల ధర్మశాస్త్రము మేలైనదని మనమెరుగుదుము. |
| తీతు | 3:9 | – ధర్మశాస్త్రమును గూర్చిన వివాదములు...... |
| ” | 3:13 | – ధర్మశాస్త్రో వేదియైన జేనాను అపొల్లోనును.... |
| హెబ్రీ | 7:5 | – ధర్మశాస్త్రము చొప్పున.... దశమ భాగం..... |
| ” | 7:11 | – ఆ లేవీయులు యాజకులైయుండగా ప్రజలకు ధర్మశాస్త్రమియ్యబడెను. |
| ” | 7:15 | – శరీరాను సారముగా నెరవేర్చబడు ఆజ్ఞ గల ధర్మశాస్త్రమును బట్టికాక,....... |
| ” | 7:18 | – ఆ ధర్మశాస్త్రము దేనికిని సంపూర్ణ సిద్ధి కలుగజేయలేదు... |
| ” | 7:27 | – ధర్మశాస్త్రము బలహీనతగల మనుష్యులను యాజకులుగా నియమించును. |
| ” | 7:28 | – ధర్మశాస్త్రమునకు తరువాత వచ్చిన ప్రమాణపూర్వకమైన వాక్యము.... |
| ” | 8:4 | – ధర్మశాస్త్ర ప్రకారము ఆర్పణలు అర్పించువారున్నారు. |
| ” | 8:10 | – వారి మనస్సులో నా ధర్మ విధులను ఉంచెదను...... |
| ” | 9:19 | – ధర్మశాస్త్ర ప్రకారము మోషే ప్రతి ఆజ్ఞను... |
| ” | 9:19 | – ధర్మశాస్త్రము ప్రకారము మోషే ప్రతి ఆజ్ఞను ప్రజలతో చెప్పిన తరువాత......... |
| ” | 9:22 | – మరియు ధర్మశాస్త్ర ప్రకారము సమస్త వస్తువులును..... |
| ” | 9:22 | – ధర్మశాస్త్రము ప్రకారము సమస్త వస్తువులును రక్తము చేత శుద్ధిచేయబడునని.... |
| ” | 10:1 | – ధర్మశాస్త్రము రాబోవుచున్న మేలుల ఛాయగలదియేగాని |
| ” | 10:9 | – ఇవన్నియు ధర్మశాస్త్రము చొప్పున అర్పింపబడుచున్నవి |
| ” | 10:16 | – నా ధర్మ విధులను వారి హృదయమందుంచి..... |
| ” | 10:28 | – ఎవడైనను మోషే ధర్మశాస్త్రమును నిరాకరించిన యెడల... |

## ధర్మశాస్త్రమును గూర్చి క్రొత్తనిబంధనలోని ప్రాముఖ్యతలు :

1. ధర్మశాస్త్రములో ప్రధానమైనవి న్యాయము, కనికరము, విశ్వాసము ..... మత్తయి 23:23.
2. నిత్య జీవమునకు వారసుడవ్వాలంటే ధర్మశాస్త్రం పాటించాలి ............... లూకా 10:26
3. మెస్సీయ ధర్మశాస్త్రమందు వ్రాయబడిన మనుష్యుడు ...................... యోహాను 1:45
4. ధర్మశాస్త్రమెరుగని జనాంగం శాపగ్రస్తులు ................................. యోహాను 7:49
5. ఇద్దరు మనుష్యుల సాక్ష్యం అవసరత ధర్మశాస్త్రమునుబట్టే ................. యోహాను 8:17
6. అగ్నిగుండానికి వెళ్లకుండా ఉండాలంటే ధర్మశాస్త్రం నమ్మాలి ............... లూకా 16:31
7. బాప్తిస్మమిచ్చే యోహానుని గూర్చి ధర్మశాస్త్రం ప్రవచించింది. .......... మత్తయి 11:13,14
8. ప్రేమ ధర్మశాస్త్రము నుండే పుట్టింది ......................................... రోమా 13:10
9. మనుష్యుడు బ్రతికినంతకాలము ధర్మశాస్త్రం ప్రభుత్వం చేస్తుంది. ............. రోమా 7:1
10. భర్త బ్రతికియున్నంతకాలము భార్య ధర్మశాస్త్రమునకు బద్దురాలై ఉంది. ..... రోమా 7:2
11. చందా ఎత్తడం, కానుకలు తీసుకోవడం ధర్మశాస్త్రమునుబట్టే .......... 1 కొరింథీ 9:8,9
12. స్త్రీలు సమాజంలో మౌనం వహించేది ధర్మశాస్త్రమును బట్టే .......... 1 కొరింథీ 14:34

## ధర్మశాస్త్రమే లేకపోతే?

1. పాపము లేదు ...................................................................... రోమా 3:20
2. అతిక్రమము లేదు ................................................................ రోమా 4:15
3. పాపము ఆరోపింపబడదు ...................................................... రోమా 5:13
4. పాపము మృతము ................................................................. రోమా 7:8
5. పాపము తెలియదు ............................................................... రోమా 7:7
6. దురాశ అంటే తెలియదు ......................................................... రోమా 7:7
7. వావి వరసులు ఉండవు ..................................................... లేవీ 18:1–23
8. పాపమునకు బలము లేదు ............................................. 1 కొరింథీ 15:56
9. తప్పు ఒప్పులు తెలియవు ....................................................... రోమా 2:15
12. ధర్మశాస్త్రం కొట్టివేయరాలేదని మెస్సీయ చెప్పాడు. .. మత్తయి 5:17,18, లూకా 16:17

(మెస్సీయ కంటే సువార్తికుడవైన నీవు గొప్పవాడివా?)

## ధర్మశాస్త్రంలో ఏమి ఉన్నవి? ఏవి కొట్టివేయబడినవి?

ధర్మశాస్త్రంలో మొత్తం 613 ఆజ్ఞలు (విధులు) ఉన్నాయి. ధర్మశాస్త్రము లేదని బోధించువారెవరైనా ఈ 613 ఆజ్ఞలు అనుసరించడం లేదని చెప్పగలగాలి. అయితే ఈ మాట ప్రపంచలో ఎవరూ చెప్పలేరు. వారికి తెలియకుండానే వారు వాటిని పాటిస్తున్నారు. ఋజువు చేయమంటారా? అయితే ఈ 613 ఆజ్ఞలు చదవండి. అందులో మెస్సీయ వచ్చిన తరువాత ఏమేమి కొట్టివేసాడో, వేటిని సవరించాడో మనం తెలుసుకుందాం. చాలామంది రెండు ధర్మశాస్త్రములున్నవని (1. దేవునిది 10 ఆజ్ఞలు ధర్మశాస్త్రం. 2. మోషే ఆచార ధర్మశాస్త్రం.) అంటారు. అది మానవకల్పితము. మెస్సీయ సవరించిన, కొట్టివేసిన విధులను పరిశీలిద్దాం.

1. యూదులకు – అన్యులకు మధ్య ఉన్న విధిరూపక ధర్మశాస్త్రం అంటే వారి మధ్య ఉన్న ద్వేషపుగోడ. ఎఫెస్సీ 2:11–22, 3:3–6.
2. రాళ్ల మీద చెక్కబడిన అక్షరములను (2 కొరింథీ 3:7,8) హృదయమనే పలకల మీద వ్రాసాడు. హెబ్రీ 8:10, 10:16, రోమా 2:15.
3. పాత రక్త నిబంధన (మేకల, కోడెల, ఎడ్ల రక్తం) కొట్టివేసాడు హెబ్రీ 8:13, తన రక్తమును స్థిరపరచాడు. హెబ్రీ 10:9.
4. ముసుగు (బలి, నైవేద్యములు) 2 కొరింథీ 3:12–18 తీసివేసాడు.
5. లేవీ యాజక క్రమం మార్చి మెల్కిసెదెకు క్రమం తెచ్చాడు. హెబ్రీ 7:11–28, 10:9.
6. బలి అర్పణలు సమాప్తం చేసాడు. రోమా 10:4, యోహాను 19:30.
7. సున్నతి కొట్టివేయబడినది అది (మోయలేనికాడి అ.కార్య. 15:10, దాస్యమను కాడి గలతీ 5:1, మెస్సీయ కృప నుండి వేరు చేయునది. గలతీ 5:4, కొలస్సీ 2:11–15) గలతీ 2:3, 5:6, ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు గలది. గలతీ 2:16, ఫిలిప్పీ 3:2,3,9, రోమా 2:29, 4:9,10.

ప్రపంచ దేశములన్నీ బైబిలు ధర్మశాస్త్రమును ఆధారము చేసుకొని ప్రభుత్వములు ఏర్పాటు చేసుకొనియున్నవి. వాటినే లా అండ్ ఆర్డర్స్ (ధర్మశాస్త్రము) గా పరిగణించారు.

**ఉదా :** మన ఇండియన్ పీనల్‌కోడ్ కూడా దీన్ని (ధర్మశాస్త్రము) కలిగియున్నది.

**గనుక ధర్మశాస్త్రము లేదని, లేక కొట్టివేయబడినదని బోధించు బోధకులందరూ అబద్ధికులే. గనుక అట్టి అబద్ధబోధకుల ద్వారా మోసపోక సత్యమును గ్రహించి పరలోక రాజ్యవారసులు కండి.**

## ధర్మశాస్త్రము లేదని బోధించు ఏ క్రైస్తవ బోధకుడైనా మా పత్రికా సవాల్‌ను ఎదుర్కొనండి!

**ధర్మశాస్త్రమనగా 613 ఆజ్ఞలు. ఇందులో 365 ఆజ్ఞలు చేయకూడదు అని బోధించునవి 248 ఆజ్ఞలు తప్పనిసరిగా చేయవలెను అని బోధించునవి. 365 + 248 = 613. క్రైస్తవ బోధకులు ధర్మశాస్త్రము నెరుగని శాపగ్రస్తులు (యోహాను 7:49). ధర్మశాస్త్రమంటే 613 ఆజ్ఞలు. (ఈ 613 ఆజ్ఞలు మీకు పుస్తకరూపంలో కావలయునంటే రూ 20/- పంపి పొందడి.) ధర్మశాస్త్రము లేదని బోధించు అబద్ద బోధకులెవరైనా ఈ 613 ఆజ్ఞలు వారు అనుసరించడం లేదని ఋజువు చేయగలిగిన యెడల, అప్పుడు నేనును ధర్మశాస్త్రము లేదని ఒప్పకుంటాను. ఈ నా పత్రికా సవాల్‌ను ఎదుర్కొని సత్యమును గ్రహించవలసినదిగా క్రైస్తవులను కోరుచున్నాను.**

**– ఎడిటర్ 'సత్యమునకై పోరాటం'**

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram - 533 253, E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma ©. All Rights reserved